



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 344 ఎడిటర్: కె.యువరాజ్ బుధవారం 22-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## అట్రాసిటీ బాధితులకు గ్రీన్ చానల్ ద్వారా సాయం



**- అట్రాసిటీ, నిఘా, పర్యవేక్షణ కమిటీ సమీక్షలో సీఎం - కేసులు ఎక్కువగా నమోదవుతున్న 73 - గ్రామాలపై నిఘా పెట్టాలి: సీఎం రేవంత్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** రాష్ట్రంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవం, పౌరహక్కుల పరిరక్షణే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం నిరంతరం చిత్తశుద్ధితో పని చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేవలం పథకాల కేటాయింపులతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, స్థిరమైన ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధించి సమాజంలో గుణాత్మక మార్పు వస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అణచివేతను, వివక్షను పూర్తిగా రూపుమాపేందుకు రాజకీయ విభేధాలను పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా వెంటనే విడుదల చేసేందుకు 'గ్రీన్ చానల్' ద్వారా నిధులు కేటాయించాలని, సకాలంలో ఆర్థిక సహాయం, పునరావాసం దక్కేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం-1989 అమలు తీరుతెన్నులపై ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ కీలకమైన సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం,

3లో

## పట్టణాల రూపురేఖలు మార్చే 'హ్యామ్'

**- 7,469 కోట్లతో భారీ మౌలిక వసతుల ప్రాజెక్టు - నాడు టీడీపీ ఆఫీసు... నేడు శాప్ కార్యాలయం - 40:60 నిష్పత్తిలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం**



**చిత్తూరు, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** రాష్ట్రంలోని నగర, పురపాలక సంస్థల్లో మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం హైబ్రీడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం-హ్యామ్)ను అమలు చేస్తోంది. రోడ్లు, డ్రెయిన్లు, సెంట్రల్ మీడియన్లు, స్ట్రీట్ లైటింగ్, పార్కులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి మౌలిక వసతుల పనులను ఒకేసారి అభివృద్ధి చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందించింది. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు మంగళవారం కుప్పం నుంచి ప్రారంభించారు. హెచ్ఏఎం ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.7,469 కోట్ల పరిపాలనా అనుమతిచ్చింది. ఇందులో రూ.5,500 కోట్లను ప్రాజెక్టు వ్యయంగా, మరో రూ.1,969 కోట్లను పదేళ్ల కాలానికి సంబంధించిన వడ్డీగా నిర్ణయించారు. ప్రాజెక్టు అమలుకు ప్రత్యేక ఆర్థిక నమూనాను రూపొందించారు. మొత్తం వ్యయంలో 40 శాతం అంటే రూ.2,200 కోట్లను ఎల్ఆర్ఎస/బీపీఎస్ నిధుల ద్వారా సమకూర్చనున్నారు. మిగిలిన 60శాతాన్ని హెచ్ఏఎం కింద ఎంపికయ్యే కన్సెషనర్ (కాంట్రాక్టరు) సమకూరుస్తారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం పదేళ్ల వ్యవధిలో 40 త్రైమాసిక యాన్యుటీ వాయిదాలుగా తిరిగి చెల్లించనుంది. మున్సిపాలిటీలపై ఆర్థిక భారం లేకుండా పనులు పూర్తిచేయనున్నారు.

రోడ్లు, డ్రెయిన్లు, మీడియన్లు, స్ట్రీట్ లైటింగ్, పార్కుల పనులను 17 ప్యాకేజీలుగా విభజించారు. 5 పబ్లిక్ హెల్త్ సర్కిళ్ల పరిధిలోని 17 జిల్లాల్లో 117 మున్సిపాలిటీలను ఈ ప్యాకేజీల్లో చేర్చారు. ఈ పనులకు మొత్తం రూ.4,289కోట్ల మేర అంచనా వ్యయాన్ని రూపొందించారు. 2,165 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించనున్నారు. డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తారు. 502 పార్కులను అభివృద్ధి చేయనున్నారు. సుమారు 210 కిలోమీటర్ల మేర సెంట్రల్ మీడియన్లను ఏర్పాటుతో పాటు సుమారు 391 కిలోమీటర్ల మేర లైటింగ్ పనులు చేపడతారు. కుప్పం, పిఠాపురం,

2లో




**- మద్యం మత్తులో విఘాతం కలిగించేవారిపై పోలీసు నిఘా**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** గణేశ నిమజ్జన శోభాయాత్రను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మద్యం విక్రయాలపై పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. నిమజ్జనం వేళ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని వైన్ షాపులు, బార్లు, క్లబ్‌లను మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షల ప్రకారం.. తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో గణేశ నిమజ్జనం ప్రారంభమయ్యే బుధవారం ఉదయం 6 గంటల నుంచి గురువారం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు మూతపడనున్నాయి.

నిజామాబాద్‌లో మంగళవారంనాడే వైన్ షాపులు బంద్ చేశారు. ఇక హైదరాబాద్ పరిధిలో శుక్రవారం వైన్ షాపులు బంద్ ఉండనున్నాయి. మద్యం మత్తులో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేశ్ విగ్రహాల తుది నిమజ్జనం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 25న మద్యం దుకాణాలు, బార్లను మూసివేయాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 25 ఉదయం 6 గంటల నుంచి 26 ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు మూసివేయాల్సి ఉంటుంది. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్బులకు ఈ ఆదేశాల నుంచి మినహాయింపు ఇచ్చారు.

## ఉపాధ్యాయుల జోలికొస్తే వదలం!

**- ఆ రౌడీ బ్యాచ్‌లో ఎవరినీ వదిలిపెట్టం: లోకేశ్ - మీ తల్లిదండ్రులు నేర్పించింది ఇదేనా? - రాప్తాడు సభలో మంత్రి లోకేశ్ మండిపాటు**



**అనంతపురం, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** 'మా ఉపాధ్యాయుల జోలికొస్తే దబిడి దిబిడే. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. దాడిలో పాల్గొన్న రౌడీ బ్యాచ్‌లో ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. రాష్ట్రంలోనే కాదు, అండమాన్‌లో ఉన్నా, ఆస్ట్రేలియాకు వెళ్లినా పట్టుకొచ్చి జైల్లో వేస్తాం' అని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన రాప్తాడులో ఎమ్మెల్యే పరిటాల సునీత, టీడీపీ ధర్మవరం ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్, పరిటాల రవీంద్రల కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు. ఆ తర్వాత జరిగిన సభ, కార్యకర్తల సమావేశంలో లోకేశ్ ప్రసంగించారు. 'గొడ్డలితో బతికినవాళ్లు గొడ్డలితోనే పోతారు. పాఠాలు చెప్పే టీచర్లపై ఎలా దాడి చేశారో చూశాం. అయ్యా జగన్ .. ఎందుకు మా ఉపాధ్యాయులంటే నీకు అంత కక్ష ..? డీఎస్సీపై చర్చకు సిద్ధమని నేను ఎన్నోసార్లు చెప్పాను. నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా జగన్‌రెడ్డీ' అని మరోసారి సవాల్ విసిరారు. ఆయన మాదిరిగా ఇతర దేశాలు, రాష్ట్రాలకు వెళ్లాలంటే తమకు కోర్టు అనుమతి అవసరం లేదన్నారు. జగన్ పెట్టిన కేసులు దొంగ కేసులని ఏకంగా సుప్రీంకోర్టే తేల్చిందని

4లో

వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?

బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఘనంగా అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాలు



**ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 (వన్‌నేషన్ ప్రతినిధి):** కర్నూలు జిల్లా శ్రీ శేష సంక్షేమ అధికారుల ఉత్తర్వుల మేరకు ఎమ్మిగనూరు ప్రాజెక్టు పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు సోమవారం పట్టణంలోని ఎమ్మెస్ నగర్ లో గల ఒకటిని ఒకటి నుంచి ఐదు వార్డు బాలింతలకు అంగన్వాడీ పిల్లలకు ఆహార భద్రత గురించి తెలియజేశారు ఆరోగ్య నియమాలను ఎలా పాటించాలి ఎలాంటి పోషకాహారం తీసుకోవాలి అనే విషయాలను గురించి పర్యావేక్షలు అంగన్వాడీ బోధకులు గర్భిణీలకు తెలియజేసి సూచనలు ఇచ్చారు ఆకుకూరలు పళ్ళు కూరగాయలు లాంటి వాటిని తీసుకుని పిల్లలు ఆరోగ్యంగా ఉండేటట్లు తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని కోరారు ప్రభుత్వం అందించేటటువంటి పోషక పదార్థాలు అన్నిటిని సక్రమంగా సకాలంలో సెంటర్ బోధకులు అందించాలని పర్యవేక్షకులు కోరారు.

# ప్రెస్ క్లబ్ గణనాధుని చెంతన అన్నదానం

## హాజరైన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు







**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో కొలువుదీరిన ఏకదంతుని చెంతన అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పర్యావరణహితంగా ఏర్పాటు చేసిన గణనాధుని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆర్టిఏ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, ఆర్టిఓ కృష్ణయ్య, ఖైరతాబాద్ సీఐ వెంకటరెడ్డిలు దర్శించుకుని గౌరీ తనయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాజేష్, ట్రెజరర్ రమేష్ వైట్ల, జాయింట్ సెక్రటరీలు హరి ప్రసాద్, బాబురావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాలకమండలి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ లో ప్రతి ఏడాది గణేష్ ఉత్సవాలతో పాటు అన్ని రకాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. సుమారు 600 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఈసీ సభ్యులు అమిత్ బట్, శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రయ్-ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఎల్బినగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** వనస్థలిపురం లోని ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం ఆశ్రయ్- ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెవులు కళ్ళకు సంబంధించిన స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ శివరాములు, ఆడియోల జస్ట్ మిస్టర్ భార్గవరావు, విజన్ టెక్నీషియన్ మిస్



రూప పాల్గొని విద్యార్థులకు చెవి కళ్ళకు సంబంధించిన సమస్యలకు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన మందులు, ఐ డ్రాప్స్,ఇయర్ డ్రాప్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కొంతమంది విద్యార్థుల్లో నత్తి సమస్య ఎక్కువగా ఉంటుందని దాంతో విద్యార్థులు మానసికంగా కృంగిపోతూ చదువులో వెనుకబడిపోతారని,నత్తి సమస్య పరిష్కారానికి బయట హాస్పిటల్ లో సుమారు ఐదు లక్షల వరకు వైద్యానికి ఖర్చువుతుందని, అంత పెద్ద మొత్తంలో ఖర్చు భరించడం మధ్యతరగతి ప్రజలకు తలకు మించిన భారమని, తమ సంస్థ ఆధ్వర్యంలో నత్తి సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని,ఎవరైనా విద్యార్థులు ఈ సమస్యతో బాధపడుతూ ఉంటే తమను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆశ్రయ్ ఆకృతి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోరంత పర్మిషన్ కొండంత నిర్మాణం

- 88 గజాలలో ఆకాశ భవనం - అధికారుల చర్యలు తర్వాత కూడా కొనసాగుతున్న నిర్మాణ పనులు.. రోడ్లపై నే ఇసుక సిమెంట్ నిల్వ - ఉచ్చు బిగుస్తున్న ఎల్ఐజి 531, 7th ఫేజ్... ఉచ్చు బిగిస్తున్న సిబ్బంది...





**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** కూకట్పల్లి ఎల్ఐజి 531,7th ఫేజ్ ప్రాంతంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణ పనులను కొనసాగు తున్నాయి అన్న ఆరోపణలు చర్చ నియాంశంగా మారాయి. నిర్మాణానికి పరిమిత అనుమతులు ఉన్నప్పటికీ అందుకు మించి నిర్మాణం చేపడుతున్నారన్న ఫిర్యాదులు నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు సమాచారం. అయితే అధికారులు గతంలో చర్యలు తీసుకున్నప్పటికీ నిర్మాణ పనులు మళ్లీ కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. తాజాగా తీసిన చిత్రాలలో భవనం చుట్టూ గ్రీన్ నెట్ ఏర్పాటు చేసి పనులు కొనసాగిస్తుండ పాటు, భారీగా ఇసుక ,సిమెంట్ బస్తాలను రోడ్లపైనే నిలువ చేసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి.

గతంలో మున్సిపల్ సిబ్బంది నిర్మాణాన్ని పరిశీలించి చర్యలు తీసుకున్నప్పటికీ, చర్యలను లెక్కచేయకుండా పనులు కొనసాగుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సంబంధిత నిర్మాణంపై మరోసారి అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తుంది.

నిర్మాణానికి ఉన్న అనుమతులు, ప్రస్తుతం చేపడు తున్న నిర్మాణం, అదనపు అంతస్తులకు సంబంధించిన అనుమతులను అధికారులు పరిశీలిస్తున్నారు. నిబంధ నలకు విరుద్ధంగా నిర్మాణం కొనసాగుతున్నట్లు తెలిస్తే తదుపరి చర్యలు తీసుకోవడానికి మున్సిపల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

అదేవిధంగా రోడ్లపై ఇసుక, సిమెంట్ తదితర నిర్మాణ సామాగ్రిని నిల్వ చేయడం వల్ల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని స్థానికులు కోరుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకున్న నేపథ్యంలో... వాటిని పక్కన పెట్టి పనులు కొనసాగుతున్నాయా? నిర్మాణానికి వాస్తవంగా ఎన్ని అంతస్తులకు అనుమతి ఉంది, ప్రస్తుతం ఎన్ని అంతస్తుల నిర్మాణం కొనసాగుతుంది అనే అంశంపై అధికారులు తదుపరి చర్యలు ఎలా తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా మారింది.

# కీసర దాయరా దళిత భూములను కాపాడాలి

**వి.హనుమంతరావు**




**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన భూములను కబ్జాదారుల నుంచి కాపాడి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కీసర మండలం రాంపల్లి దాయరా, కీసర దాయరా గ్రామాల్లోని 94 ఎకరాల దళిత భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 1973లో భూ పరిమితి చట్టం తెచ్చి పేదలకు భూములు పంపిణీ చేసిందని, ఇందిరా గాంధీ హయాంలో ఇచ్చిన భూములే నేడు దొరల పాలవు తున్నాయని ఆరోపించారు. 1981లో సర్వే నెంబర్లు 173, 174, 175, 176, 179, 213లోని 94 ఎకరాల 02 గుంటల భూమిని 10 మంది దళితులకు 38-ఈ కింద పట్టా ఇచ్చారని, దీనిపై పట్టాదార్లు వేసిన అప్పీల్ ను 1989లో జాయింట్ కలెక్టర్ కొట్టివేశారని తెలిపారు.

అనంతరం పట్టాదార్లు హైకోర్టులో వేసిన సి.ఆర్.పి. 1717/96లో 1997లో పెట్టిన రాజీ మెమోలో చనిపోయిన వారి సంతకాలు ఉన్నాయని, ఒక వ్యక్తి మరణించిన 14 ఏళ్ల తర్వాత ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసి భూములను దక్కించుకున్నారని వీహెచ్ ఆరోపించారు. ఆ కేసు హైకోర్టులో సెట్-అసైడ్ అయినా దాని ఆధారంగానే అధికారులు పట్టాదార్లకు పాస్ బుక్ లు ఇచ్చారని పేర్కొన్నారు. రాగి కృష్ణారెడ్డికి సంబంధించిన 94 ఎకరాల్లో 36 ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారు లకు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని, ప్రభుత్వ భూము లను ఎవరూ విక్రయించే హక్కు లేదన్నారు. గత పదేళ్ళుగా ఈ అంశంపై తాను పోరాడుతున్నానని, బీఆర్ఎస్, ధరణికి వ్యతిరేకంగా కూడా పోరాటం చేశానన్నారు.

పేదలు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన అందిస్తున్నామని చెబుతున్నందున ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను కాపాడాలని, ఆ పాస్ బుక్ లను రద్దు చేసి భూ-భారతి పోర్టల్ లో అసలైన 10 మంది దళితుల పేర్లను నమోదు చేసి, ఫోర్జరీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పట్టణాల రూపురేఖలు మార్చే 'హ్యామ్'

(1వ పేజీ తరువాయి)

మంగళగిరి మున్సిపాలిటీల్లో యూజీడీ నిర్మాణాలకు ప్రత్యేక కేటాయింపులు చేశారు. ఈ మూడుచోట్ల కలిపి రూ.650 కోట్లతో పనులు చేయనున్నారు. హెచ్ఏఎం కింద చేపట్టే 17 రోడ్ల ప్యాకేజీలకు టెండర్లను ఇప్పటికే పిలిచారు. అన్ని ప్యాకేజీలకు లెటర్ ఆఫ్ అవార్డ్ (ఎల్ఓఏ)లను సెప్టెంబరు 30 నాటికి జారీ చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కింద చేపట్టే పనులు 2028 చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది.

# పట్టణ అభివృద్ధికి 31 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం

-ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్): రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం చేపట్టిన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (HAM) ప్రాజెక్టుల వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎస్బిఐ సర్కిల్ నుంచి కుర్ణీ కళ్యాణ మండపం వరకు ర్యాలీగా చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి అనంతరం సభా వేదికపై జ్యోతి ప్రజ్వలన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11,360 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా ప్రారంభించగా అందులో భాగంగా ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి 31కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో రోడ్ల అభివృద్ధి, మురుగు నీటి కాలువల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, తాగునీటి పైపులైన్ల మెరుగుదల మౌలిక వసతుల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిస్తూ, ఎమ్మిగనూరు పట్టణాన్ని ఆధునిక వసతులతో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురువ మల్లయ్య, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ మిన్నప్ప, పట్టణ టీడీపీ అధ్యక్షులు మహేష్, పట్టణ కోశాధికారి విజయలక్ష్మి, కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, వార్డు కమిటీ నాయకులు, మహిళలు, ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





దిల్‌షుక్‌నగర్, సెప్టెంబర్, 22 (వన్ నేషన్): దిల్సుక్నగర్ దుర్గా నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2500 మంది భక్తులు విచ్చేసి ఈ అన్న ప్రసాద స్వీకరించారు. గత కొన్ని సంవత్సరాలుగా దుర్గా నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారని ఈ ఏడాది కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దుర్గా నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ యాదవ్, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ తెలిపారు. ఈ దుర్గ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని బిజెపి ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సామ రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా సురేష్ యాదవ్ ,వినోద్ కుమార్, సామ రంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ... దుర్గా నగర్ యూత్ అసోసియేషన్ వారు గత కొన్ని సంవత్సరాలుగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ఎల్లవేళలా ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు వారిపై ఉండాలని అలాగే ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలపై కూడా ఉండాలని ఆకాంక్షించారు.

# అట్రాసిటీ బాధితులకు గ్రీన్ చానల్ ద్వారా సాయం

(1వ పేజీ తరువాయి)

బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను ముఖ్యమంత్రి సమీక్షించారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరు తోపాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన చివరిసారిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరి గిందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ సమీక్ష జరగడం, దళిత, గిరిజన వర్గాల భద్రత, సంక్షేమం పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న ఉన్నతమైన ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు క్రమంగా తగ్గుముఖం పట్టాయని అధికారులు సమావేశంలో వెల్లడించారు. అయినప్పటికీ.. కొన్ని నిర్దిష్ట జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో కేసుల తీవ్రత ఎక్కువగా నమోదవుతోందని ముఖ్యమంత్రికి ప్రాథమిక నివేదిక సమర్పించారు. దీంతో.. ఆయా గ్రామాలపై పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాలు కూడా క్రమం తప్పకుండా జరిగేలా చూడాలన్నారు. ఇటీవల జరిగిన షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడ నర్సుపై హత్యాచారం కేసులను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించి.. బాధిత కుటుంబాలకు వేగవంతంగా న్యాయం చేయాలన్నారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ఎల్లప్పుడూ సొంత బిడ్డల్లా ఆదరించిందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గతంలో పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందించారని, ఆ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారమే ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గృహ నిర్మాణంలో విప్లవాత్మక మార్పుగా రాష్ట్రంలో 16 శాతం ఉన్న ఎస్సీ జనాభాకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రికార్డు స్థాయిలో 31 శాతం లబ్ధి చేకూర్చామని తెలిపారు.

అదేవిధంగా 10 శాతం ఉన్న ఎస్టీ జనాభాకు 17 శాతం ఇళ్లను కేటాయించామన్నారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు 3.48కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, తద్వా రా దళిత, గిరిజన, ఆదివాసీ కుటుంబాలకు నాణ్యమైన పౌష్ఠికాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.సంక్షేమ హాస్టళ్లకు నిరంతర నిధులు..విద్య ఒక్కటే మానవ జీవితాలను పూర్తిగా మార్చగలదని, సామాజిక అసమానతలకు, అణిచివేత ధోరణులకు చదువే శాశ్వత పరిష్కారమని సీఎం రేవంత్ అన్నారు.

# ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావంపై అవగాహనతో వృక్షారోపణ







ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్): ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు, ఎల్నినో ప్రభావంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కావ్య శ్రీ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల ప్రాధాన్యత, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్ర బాబు వైస్ ప్రిన్సిపాల్ ఎన్. అమర్నాథ్, పాల్గొని విద్యార్థులను అభినందించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కావ్య శ్రీ సమన్వయంతో నిర్వహించారు. ఆదిత్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యార్థులు ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేయించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్): బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ నందు నివాసం ఉండే కృష్ణప్రసాద్ ఊపిరితిత్తులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని సంప్రదించారు. స్పందించిన సుధీర్ రెడ్డి వారి చికిత్సకు అవసరమైన వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దరఖాస్తు చేయించారు.దానికి గాను రూ. 2,00,000 (రెండు లక్షల రూపాయలు) ఎల్.ఓ.సీ మంజూరు కాగా ఆ చెక్కును బాధిత భార్య నీరజ కి అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక మంది పేద కుటుంబాలకు సహాయం చేసే అవకాశం లభించిందన్నారు. అనంతరం బాధిత భార్య మాట్లాడుతూ మా వారి ఆరోగ్య సమస్య విషయంలో సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.చికిత్స కోసం చెక్కు అందించడంలో ఆయన చూపిన మద్దతు జీవితాంతం మరువలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త మధుసాగర్ పాల్గొన్నారు.

# గణేశునికి ప్రత్యేక పూజలు



మోత్కూరు సెప్టెంబర్ 22 (వన్‌నేషన్): మోత్కూరు మండలంలోని పనక బండ గ్రామంలో భీమా సేన అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఏడో వార్డు సభ్యులు మంగళవారం పైళ్ళ మహాలక్ష్మి సతీష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పైళ్ల మంజుల, శరణ్య, క రాములమ్మ, రాదరపు పార్వతమ్మ, అంజయ్య, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ భజన మండలి వారిచే గణేష్ మండపం వద్ద భజన కార్యక్రమం



అత్తాపూర్, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్): హైదరాబాద్ అత్తాపూర్ శ్రీ బాల్ గణేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఓంకార్ భజన మండలి వారిచే గణేష్ మండపం వద్ద భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తి భావంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహిస్తున్న ఈ భక్తి గీతాల కార్యక్రమంలో భక్తులందరూ ఎంతో ఉత్సాహంగా భక్తి పాటలు, భజనలో పాల్గొని స్వామి వారి కృపపాత్రులయ్యారు. ప్రతి రోజు ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, ఒక రోజు సామూహిక ఆర్తి,ఇంకో రోజు అన్నదానం, పిల్లలు సంస్కృతి కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ బాల్ గణేష్ మిత్ర మండలి సభ్యులు నంద కిషోర్, నవీన్, భారత్, అశోక్, మహేష్, పవన్, ధనరాజ్, యువరాజ్, అభిషేక్, రాహుల్, శివ, ఉదయ్, కిషోర్,సాయి తదితరులు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో ఉత్సాహం గా వినాయక లడ్డూ వేలం..

## - రూ. 99 వేలకు దక్కించు కున్న ఆకుల మధుకర్

**మేడ్చల్ / మేడిపల్లి / సెప్టెంబర్ 22/వన్ నేషన్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్‌లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ వేడుకల్లో భాగంగా నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి లడ్డూ వేలం పాట అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ లడ్డూ వేలంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల మధుకర్ రూ. 99,000/- (అక్షరాలా తొంభై తొమ్మిది వేల రూపాయలు) చెల్లించి లడ్డూను దక్కించుకున్నారు.



అనంతరం ఈ లడ్డూను పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్వయంగా ఆకుల మధుకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల మధ్య భక్తి భావంతో పాటు ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ వేలం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, బండి శ్రీరాములు గౌడ్, చెరుకు మహేష్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణలో తెలంగాణకు జాతీయ గుర్తింపు

**హైదరాబాద్/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 (వన్‌నేషన్):** డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీసుశాఖ జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకుంది. ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య నేతృత్వంలో చేపట్టిన సమన్వయ చర్యలు, దర్యాప్తు, డ్రగ్స్ ముఠాల కట్టడి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు లభించింది. న్యూఢిల్లీలో నార్కోటిక్స్ కంట్రోల్‌బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జాతీయ స్థాయి యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ అధిపతుల సదస్సులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా సందీప్ శాండిల్య జాతీయ స్థాయి పురస్కారం అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏడు అంశాల్లో ఈగల్ ఫోర్స్



80శాతానికి పైగా మార్కులు సాధించింది. జాతీయ స్థాయిలో పురస్కారం సాధించిన ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్యను, సిబ్బందిని డీజీపీ సీవీ ఆనంద్ ఈ సందర్భంగా అభినందించారు.




## - ఆసియాగేమ్స్ మహిళల క్రికెట్‌లో రెండో టైటిల్ - అదరగొట్టిన షఫాలీ, మంధాన, రిచా - ఫైనల్లో శ్రీలంక చిత్తు - ఈ క్రీడల్లో భారత్‌కిదే తొలి పసిడి పతకం

నిస్సిన్: ప్రతిష్టాత్మక ఆసియాగేమ్స్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు తమ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో శ్రీలంకపై 147 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించిన హర్మన్‌ప్రీత్ సేన.. తాజా గేమ్స్‌లో దేశానికి తొలి స్వర్ణ పతకం అందించింది. అలాగే భారత జట్టుకిది వరుసగా రెండో గోల్డ్ మెడల్ కావడం విశేషం. 2023లోనూ పోడియం సాధించింది. అటు రన్నరప్ శ్రీలంక రజతంతో సరిపెట్టుకుంది. మరో మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించిన పాకిస్థాన్‌కు కాంస్యం లభించింది. ఇక శ్రీలంకపై ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 216 పరుగులు సాధించింది. పవర్‌ప్లేలో భారత్ 67 పరుగులతో పటిష్టంగా నిలిచింది. ఓపెనర్లు స్మృతి మంధాన (45 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సర్లతో 79) హాఫ్ సెంచరీ చేయగా, షఫాలీ వర్మ (29 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 48)తో పాటు చివర్లో రిచా ఘోష్ (22 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 49 నాటౌట్) చెలరేగారు. ఆఖరి ఓవర్లో ఏకంగా 25 పరుగులు రావడంతో భారత్ స్కోరు 200 మార్క్ దాటగలిగింది. ఆ తర్వాత ఛేదనలో శ్రీలంక 15.4 ఓవర్లలో 69 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ చమరి ఆటపట్టు (29), కౌషని (14) మాత్రమే రాణించారు. స్పిన్నర్లు దీప్తి శర్మ మూడు.. షఫాలీ, శ్రేయాంక, శ్రీచరణిలకు రెండేసి వికెట్లు దక్కాయి.

భారత్: 20 ఓవర్లలో 216/3 (మంధాన 79, రిచా 49 నాటౌట్, షఫాలీ 48;

శ్రీలంక: 15.4 ఓవర్లలో 69 ఆలౌట్ (చమరి 29, కౌషని 14; దీప్తి 3/6, షఫాలీ 2/3, శ్రేయాంక 2/9, శ్రీచరణి 2/13).

# పీర్జాదిగూడలో వైభవంగా గణపతి నిమజ్జనోత్సవం..

## - లడ్డు వేలంలో హ్యాట్రిక్ కొట్టిన బండి ప్రణవ్



గౌడ్!

**మేడ్చల్,మేడిపల్లి /సెప్టెంబర్ 22/వన్ నేషన్ :** భక్తిశ్ర ద్ధలతో సాగిన గణపతి నవరాత్రుల వేడుకలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, పీర్జాదిగూడ బండి సత్తయ్య నగర్ కాలనీలో ఘనంగా ముగిశాయి. యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో స్వామివారి లడ్డు వేలంపాట స్థానికంగా తీవ్ర ఉత్కంఠను రేకెత్తించిం ది. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో రికార్డు స్థాయి ధర పలికింది.

### హోరాహోరీగా లడ్డు వేలం పాట

ఆదివారం రాత్రి నిర్వహించి న గణపతి లడ్డు వేలం పాటలో స్థానిక యువకులు, ప్రముఖులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అభినాష్ రెడ్డి: రూ. 2.20 లక్షలు, నర్సిరెడ్డి: రూ. 2.00 లక్షలు, బండి ప్రణవ్ గౌడ్: రూ. 2,50,000 (అత్యధిక బిడ్). చివరకు మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ తనయుడు బండి ప్రణవ్ గౌడ్ రెండు లక్షల యాభై వేల రూపాయలకు లడ్డును దక్కించుకుని అందరి ప్రశం సలు అందుకున్నారు.

### మూడేళ్లుగా తగ్గని జోరు.. హ్యాట్రిక్ రికార్డు!

గత మూడు సంవత్సరాలు గా వరుసగా గణపతి లడ్డు ను కైవసం చేసుకుంటూ ప్రణవ్ గౌడ్ అరుదైన హ్యాట్రి క్ రికార్డును సొంతం చేసు కున్నారు. మొదటి సంవత్సరం: రూ. 1,50,000, గత సంవత్సరం: రూ. 1,80,000, ఈ సంవత్సరం: రూ. 2,50,000.

### భక్తుల ఆనందోత్సాహాలు

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బండి రమ్య



సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. “ఆ లంబోదరుడి కృపతో మా కుటుంబ సభ్యులు, కాలనీవాసులు అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నాం” అని తెలిపారు. విజేత బండి ప్రణవ్ గౌడ్ మాట్లాడుతూ “స్వామివారి కటాక్షంతో వరుసగా మూడేళ్లుగా ఈ అదృష్టం దక్కడం చాలా సంతోషంగా ఉంది” అని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బండి సత్తయ్య నగర్ కాలనీ వాసులు, బండి కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల కాలనీల ప్రముఖులు, యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు భారీ సంఖ్యలో స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల జోలికొస్తే వదలం!

(1వ పేజీ తరువాయి)

చెప్పారు. ‘ఉపాధ్యాయులపై దాడికి రౌడీమూకలను పంపారు. మొన్నటివరకు మన పార్టీలో వంగి, వంగి ఉన్నవారు.. ఇప్పుడు అక్కడకు వెళ్లి కాలరెగరేస్తున్నారు. వదిలిపెట్టను భయ్యా..! రెడ్‌బుక్‌కు కట్టుబడి ఉన్నా’ అని తేల్చిచెప్పారు.

జగన్ ఐదేళ్ల హయాంలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని లోకేశ్ గుర్తుచేశారు. ‘ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు.. ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదు. సీఎం చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే చేశా రు. దాన్ని ముందుకు సాగనివ్వకుండా చేసేందుకు వైసీపీ నాయకులు 300కిపైగా కేసులు వేశారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. డీఎస్సీని ఎక్కడా కోర్టు తప్పుపట్టలేదు. ఏడాది తర్వాత ఇప్పుడొచ్చి అవినీతి జరిగిందని అంటున్నారు’ అని విమర్శించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయన్నారు.

‘ఎన్నికలు.. ఎన్నికలే.. తగ్గేదేలే. కష్టపడాలి.. పనిచేయాలి. 2024 ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో 94 శాతం స్థానాలు కైవసం చేసుకున్నాం. స్థానిక ఎన్నికల్లో 94 శాతం కంటే ఎక్కువ ఫలితాలు సాధిద్దాం. కార్యకర్తలకు ఒకటే చెబుతున్నా.. కష్టపడదాం.. ప్రజలకు సేవచేద్దాం. మనది పెద్ద కుటుంబం. కోటీ ఆరు లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఇప్పుడు పవనన్న మన కుటుంబ సభ్యుడయ్యారు. బీజేపీ కూడా మన కుటుంబంలో చేరింది. 3 పార్టీలూ ఏపీని ముందుకు తీసుకెళ్తున్నాయి. సమస్యలేవైనా ఉంటే 4 గోడల మధ్య కూర్చుని పరిష్కరించుకుందాం. నిర్ణయం తీసుకున్న తర్వాత దానికి అందరూ కట్టుబడి ఉండాలి.’ అన్నారు. ‘ఈ రోజు మనం వేదికపై ఉన్నామంటే కారణం వేదిక కింద ఉన్న టీడీపీ కార్యకర్తల త్యాగం. ఎత్తిన పసుపు జెండా దించకుండా, మడమ తిప్పకుండా, టీడీపీకి కాపలాకాసిన కార్యకర్తగా ఇక్కడకు వచ్చాను’ అని లోకేశ్ చెప్పారు.

### సిద్ధాంతం కోసం పోరాడిన పరిటాల రవి..

‘నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల రవి. ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక అభివృద్ధి పనులు చేశారు. సీమలో మహిళలు బయట తిరగాలంటే బయపడే పరిస్థితి ఉండేది. దానికి ఫుల్‌స్టాప్ పెట్టిన నాయకుడు మన పరిటాల’ అని లోకేశ్ చెప్పారు. ‘రాప్తాడు ప్రజలు చాలా మంచోళ్లు. యువగళం పాదయాత్రలో వీళ్లెవరూ నా చేతులను గీరలేదు. ధర్మవరంలో అయితే మొత్తం గీరేశారు..’ అని లోకేశ్ సరదాగా అన్నారు. 2019–24 మధ్య పడిన కష్టాలను పార్టీ శ్రేణులు గుర్తుచేసుకోవాలని అన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**